# ఆదర్శమా! మేలుకో

గుడిసేవ సుందరరామయ్య




'కైలాస్ కుంజ్' ముందు స్కూటర్ ఆపాను. వెనుక కూర్చున్న అప్పలస్వామి చటుక్కున దిగి స్కూటర్ అందుకున్నాడు.

నేను మెల్లగా గేట్లోంచి లోపలికి నడిచాను. ఓపెన్ ఎయిర్లో హాయిగా వుంటుందని భావించి బయట వేసిన కుర్చీలో కూర్చున్నాను.

స్కూటర్‌ను పార్క్ చేసి అప్పలస్వామి కూడా లోపలికి వచ్చాడు. "అలా కూర్చో!" అన్నాను అతనిచ్చిన కీ చైన్ అందుకొంటూ.

"ఫర్లేదులెండి!" అన్నాడు బిడియపడుతూ.

"డోంట్ ఫీల్ షై! అలా కూర్చో!" అన్నాను ఎదురుగా వున్న కుర్చీని చూపిస్తూ.

"అలాగే సార్!" అంటూ ఇబ్బంది పడుతూనే కూర్చున్నాడు. అప్పలస్వామి పాత కాలం మనిషి. అందుచేతనే తన ఆఫీసర్ ముందు కూర్చోటానికి జంకుతున్నాడు. అదే ఈ తరం కుర్రాడైతే ఆఫర్ చేయక ముందే కుర్చీలో కూలబడి వుండేవాడు. ఆ తరం వాళ్ళకున్న అభిమానం, ఓర్పు, కర్టసీ ఈతరం వాళ్ళలో కన్పించటంలేదు. కల్లా కపటం లేని తరం వాళ్ళది. ఎవరిని ఎలా గౌరవించాలో, ఎవరి పట్ల ఎలా ప్రవర్తించాలో వాళ్ళకు బాగా తెలుసు తోటి మనిషిని గౌరవించాలన్న విజ్ఞత నానాటికీ క్షీణిస్తూంది. నాల్గు డబ్బులు కళ్ళ చూడగానే ఎవ్వరినీ లెక్కచేయదు నేటి మనిషి. తెగింపు, సాహసం. ధైర్యం మనిషికి అవసరమే! అయితే ఎదుటి వ్యక్తిని చిన్నచూపు చూడకూడదన్న ఇంగిత జ్ఞానం కూడా అవసరమన్న విషయాన్ని మర్చిపోకూడదు. నేను ఈ తరానికి చెందిన వ్యక్తిని అయినప్పటికీ ఆ తరం వాళ్ళ నియమాల పైన, పద్ధతుల పైన మక్కువ ఎక్కువ అందుకే అప్పలస్వామి నన్ను బాగా ఆకర్షించాడు.

"సార్!" అంటూ బేరర్ మెనూకార్డు అందించాడు. అందులోని లిస్టును ఓ సారి పరిశీలించి "రెండు ఐస్‌క్రీమ్ పట్టుకురా!" అని ఆర్డరిచ్చాను. అప్పలస్వామి తలవంచుకొని మౌనంగా కూర్చున్నాడు.

ఏత్తైన విగ్రహం, గుబురు మీసాలు, జులపాల జుట్టు, గుండ్రటి కళ్ళద్దాల జోడు— చూపరులకు ఎంతో నిండుగా కన్పిస్తాడు అతను. ప్రమోషన్ మీద నేను ఈ వూరొచ్చి నెల రోజులు కూడా కాలేదు. కాని అప్పలస్వామి వ్యక్తిత్వం ఎలాంటిదో, అతని పద్ధతులు ఎలాంటివో అనుక్షణం గమనిస్తూనే వున్నాను. ఆఫీసులో అడుగు పెట్టినది మొదలు సాయంత్రం ఆరుగంటలవరకు ఏదో పని చేస్తూనే వుంటాడు. హెడ్ ప్యూన్ అన్న అహంకారం కాని, తనకు అప్పజెప్పిన పనులను మిగతా ప్యూన్‌లకు పురమాయించే పద్ధతులు కాని అతనికి తెలీదు. అతని సహజగుణాలైన సహనం, ఓర్పు అతని వ్యక్తిత్వానికి మరింత వన్నె తెచ్చాయి. అప్పలస్వామి పట్ల స్టాఫ్‌లో అందరికీ సదభిప్రాయం వుంది. ఈ వూళ్ళో అడుగు పెట్టగానే స్టేషన్లో స్వాగతం చెప్పిన వాళ్ళలో అతను కూడా వున్నాడు. నేను చెప్పిన నాల్గు రోజులకే దొండపర్తిలో ఓ చక్కని ఇంటిని కూడా ఏర్పాటు చేశాడు అతడు. మనుషులంటే అతనికి అభిమానం ఎక్కువ. అందరి విషయం ఎలావున్నా నేనంటే అప్పలస్వామికి మరింత అభిమానం. అందుక్కారణం అతని స్వంత వూరు, మా మామగారి ఊరు ఒకటే కావటం...

ఐస్‌క్రీమ్ కప్పును టేబుల్ మీద వుంచాడు బేరర్.

"తీసుకో అప్పలస్వామీ!" అంటూ ఓ కప్‌ను అతని ముందు వుంచాను.

"ఇప్పుడెందుకు సార్!" కృతజ్ఞతగా చూశాడు.

# కళ్ళు చెదరే తెల్లదనంకోసం పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల




తెల్ల బట్టలు కళ్ల మిరుమిట్లు గొలిపే తెలుపు తేవడమే కాదు—పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల మీ రంగు బట్టలు ఉతకడానికీ పనికి వస్తుంది.

వాడుకలో సౌకర్యం, లాభం తెచ్చే పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల - ప్రతి విషయాన్ని ప్రత్యేకంగా చూసే గృహిణుల తొలి ఎన్నిక అనాలి.

నిజమైన తెల్లదనానికి పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల.

**అల్ట్రా మరైన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్**
రాణిపేట-642 403 తమిళనాడు.

Sista's-UPL-58,82 TE


## ఆదర్శమా! మేలుకో!!

"ప్రొద్దున్నుంచీ ఒకటే ఎండ. ఇది కాస్త కడుపులో పడితే చల్లగా వుంటుంది" అన్నాను.

"ఇది తింటే కడుపులో చల్లగా వుంటుందేమోకాని గుండెల్లో వేడి తగ్గదు సార్! అన్నాడు.

అతని మాటలో దాగున్న బాధను గుర్తించాను. ప్రొద్దుట నుండీ అతను అదో మాదిరిగా వున్నాడు. కళ్ళల్లో ఏదో దిగులు గూడు కట్టుకున్నట్లనిపించింది. ఈ కాలంలో కుటుంబ బాధలు ప్రతి ఒక్కరికీ తప్పవు. కష్టాలు, కన్నీళ్ళు మనుషులను ముఖ్యంగా మధ్యతరగతి వాళ్ళను సదా నీడల్లా ఆశ్రయించే వుంటాయి. ఇది నెలాఖరు బహుశా ఏమైనా ఆర్థిక ఇబ్బందులున్నాయేమో?

ఆ ప్రదేశంలో అతని బాధలను ఏకరువు పెట్టమని అడగటం భావ్యం కాదని భావించి బేరర్‌కు బిల్లు చెల్లించి బయటకు నడిచాను.

"కాస్సేపు అలా డైమండ్ పార్కులో కూర్చుని వెళ్దాం! వస్తావా?" అని అడిగాను.

"అలాగే సార్!" అంటూ నేనిచ్చిన కీ చైన్ అందుకొని స్కూటర్ దగ్గరకు వెళ్ళాడు. ఎదురుగా కన్పిస్తున్న పార్కు వైపు చూస్తూ అడుగులు వేశాను. నేను మెల్లగా ఇనుప గేటులోంచి లోపలికి నడిచాను. అప్పటికే పార్కంతా జనంతో నిండిపోయింది. సిమెంటు బెంచీలు ఎక్కడా ఖాళీలేవు.

మెల్లగా వెళ్ళి పచ్చగడ్డి మీద కర్చీఫ్ వేసుకొని కూర్చున్నాను.

"హలో! అనూ! హవార్యూ?" అన్న మాటలు విన్పించగానే ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాను.

ఓ పదహారేళ్ళ పంజాబీ అమ్మాయి మరోటీనేజ్‌గర్ల్‌ను పలకరిస్తూంది.

'అనూ' అన్న పదం విన్పించగానే నా మనసులో అన్నపూర్ణ రూపం తళుక్కుమంది. జేబులోంచి పర్సు తీశాను. ఫొటోలో అన్నపూర్ణ నవ్వుతూంది ...

అలికిడయితే బెదిరిపోయే కళ్ళు, పట్టుకుంటే కందిపోయే చెక్కిళ్ళు, అలల్లా అదిరిపడే అధరాలు, స్వచ్ఛమైన రత్నాల్లాంటి పళ్ళు ...

'అనూ! నిన్ను చూస్తుంటే ఏమనిపిస్తుందో తెలుసా?'

'ఊఁ' సిగ్గు.

'జీవితాంతం ఇలానే నీ ముఖంలోకి చూస్తూ కాలం గడపాలనుంది'

'అలానా!' కిసుక్కున నవ్వు.

అది స్వరంకాదు! వేయి వీణలు ఆలపించిన రాగమాలిక అది నవ్వు కాదు! కోటి చంద్రులు కురిపించిన వెన్నెలసోన.

'అనూ! ఈ నవ్వులు, కలకాలం నీ పెదవుల మీద నాట్యం చేయాల సుమా!'

'మీ హృదయంలో నా కెప్పుడూ ఇలానే స్థానం వుండాలి మరి!' గువ్వలా ఛాతీమీద వాలిపోయింది

'ష్యూర్! ష్యూర్!' అంటూ హృదయానికి హత్తుకొన్నాను అనూను ఓ వెన్నెల రాత్రి

కాని.. నేను ఆమెకిచ్చిన మాట నిలబెట్టుకొన్నానా? లేదు...ఎందుచేత?

"తాళాలివిగో సార్!" అన్న అప్పలస్వామి పలుకులు వినగానే నేను కంగారుపడుతూ పర్సు మూసేసి జేబులో పెట్టుకొన్నాను.

"అలా కూర్చో!" అన్నాను.

నాకు కొంచెం దూరంగా అప్పలస్వామి చతికిలపడ్డాడు. దూరంగా కన్పిస్తున్న డాబాల వైపు చూస్తూండి పోయాడు.

"చూడు అప్పలస్వామీ! నీ ముఖం చూస్తుంటే మనసులో ఏదో దిగులు పెట్టుకొని బాధ పడుతున్నట్లుంది, కారణం నేను తెల్సుకోవచ్చా?"

"మా అమ్మాయి గుర్తొచ్చింది సార్!" అన్నాడు.

"అలాగా!"

"ఒక్కగానొక్క కూతురు సార్! మంచి సంబంధం తెచ్చి పెళ్ళి చేశాననుకొన్నానేకాని దాని జీవితం యిలా తెల్లారుతుందనుకోలేదండి!"

"అసలేం జరిగింది?" ఆత్రంగా అడిగాను.

"కుర్రాడు ఫేక్టరీలో మెకానిక్కుగా చేస్తున్నాడని, బుద్ధిమంతుడని తృప్తిపడి పిల్లనిచ్చాంసార్! కాని అతని తల్లి పత్తి డబ్బు మనిషి గయ్యాళిగంప. మా అమ్మాయి మనసు అసలే మెత్తన. ఏ మాత్రం కష్టం వొచ్చినా తట్టుకోలేదు నా తల్లి. అలాంటి అమాయకురాలిని పెళ్ళయిన రెండు నెలలకే పుట్టింటికి పంపించేశారు సార్! చుట్టుపక్కలోళ్ళంతా మొగుడొదిలేశాడని చెప్పుకొంటుంటే దాని మనసు వింత బాధపడిందో ఆలోచించుకోండి. ఓసారి బావిలోదూకి ఆత్మహత్య చేసుకోబోయింది. సమయానికి మా తమ్ముడు చూసి కాపాడాడు" అప్పలస్వామి కంఠం గద్గదమైంది. అతని పరిస్థితికి నా హృదయం జాలితో నిండిపోయింది.

"ఇంతకూ అమ్మాయిని వాళ్ళు పుట్టింటికి ఎందుకు పంపించారు? కట్నం డబ్బు యివ్వలేదా?"

"ఆ విషయంలో ఏమీ లోపం చేయలేదండి సమయానికి డబ్బు తక్కువైతే పరంధామయ్య మేస్టారే సాయం చేశారు. మీరాయన పేరు విన్నారా సార్?"

"ఎవరాయన?"

"అన్నపూర్ణమ్మగారి తాతగారండి!"

"అయితే అన్నపూర్ణ నీకు తెలుసా?"

"చిన్నప్పుడు ఆవిడగారిని నా భుజమ్మీద ఎత్తుకొని ఆడించేవాణ్ణి సార్! పరంధామయ్య మేస్టారు ఇంట్లో నేనెంతో చనువుగా తిరిగే వాణ్ణండి నా గాథ విని ఆయనే పెళ్ళికి డబ్బుసాయం చేశారు.."

"అలాగా! అన్నీ అనుకొన్న ప్రకారం జరిగినప్పుడు తగాదా ఎందుకు?"

"అబ్బాయికి టేపురికార్డరుయివ్వలేదని.." గతుక్కుమన్నాను

కొరడాతో ఎవరో వీపు మీద చెళ్ళున చరిచినట్లయింది.

"మనుషులు ఎదిగినా మనసులు ఎదగటం లేదుసార్ ఈ కలియుగంలో. మా అమ్మాయి జీవితానికి టేపురికార్డరు ముడిపెట్టారు ఆ దౌర్భాగ్యులు..." అప్పలస్వామి కంఠంలో క్రోధం ధ్వనించింది.

"అప్పలస్వామీ! డబ్బునేనిస్తాను, టేపురికార్డరుతో మీ అమ్మాయిని అత్తవారింటికి పంపించు!" అన్నాను.

"ఆ మాత్రం మంచితనం, ఆలోచన మా అల్లుడికుంటే మా అమ్మాయి నాకు దక్కి ఉండేది సార్!"

అతని కళ్ళల్లో అస్పష్టంగా నీటి పొరలు కదలాడాయి.

"ఇప్పుడు మీ అమ్మాయి ఎక్కడుంది?" నా ప్రశ్నకు సమాధానంగా చేతులెత్తి ఆకాశం వైపు చూపించాడు.


"ఓ మైగాడ్... చనిపోయిందా? ఎలా జరిగింది ఈ ఘోరం?" నాకంఠం వణికింది.

"మీ లాంటి ధర్మాత్ముల దగ్గర అప్పుచేసి టేపురికార్డరుతో అమ్మాయిని కాపురానికి పంపించాను సార్. కాని ఆ రాక్షసులు అంతటితో తృప్తిపడలేదు. వాచీలని, మంచాలని, కంచాలని... ఇలా తీర్చాల్సిన లాంఛనాలు ఏవీ తీసుకు రాలేదని అత్త సాధింపు మొదలు పెట్టింది. వాళ్ళు పెట్టే చిత్రహింస సహించలేక కిరసనాయిలు పోసుకొని చచ్చిపోయింది సార్!"

"ఛీ! ఛీ! పాడు మనుషులు! ప్రాణం వున్న మనిషికంటే ప్రాణంలేని వస్తువులకే విలువిస్తున్నారా?" ఆవేశంగా అరిచాను.

బయట టాంకర్ హారన్ చెవులు చిల్లులు పడేలా విన్పించటంతో అప్పలస్వామితోపాటు నేను కూడా రోడ్డుమీదికి చూశాను.

"ఆ తాళాలీయండి సార్! లారీ వోడికి






డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ వవసరము లేదు. పాప ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 700, 1010.




బైద్యనాథ్
చ్యవన్‌ప్రాశ్
స్పెషల్

- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
- శరీరమునకు శక్తిని ప్రసాదించి రోగ క్షమతను కలుగజేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు కాల్షయం తగ్గుదలలో అత్యంత ప్రయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.




కుటుంబాని కంతటికీ ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

INTERMARK/CHS/13T


## ఆదర్శవమా! మేలుకో!!

రోడ్డుమీద మన స్కూటరు అడ్డుగా వున్నట్టుంది హారను తెగమోగిస్తున్నాడు!'' అనేసి కీ చైన్ తీసుకొని బయటకు వెళ్ళాడు నా మనసులో రావ్ గారు మెదిలారు.

సంసార నౌకను లాగిలాగి చిక్కి శల్యమైన ఆయన రూపం గుర్తుకు వచ్చింది. సేల్స్ ఇన్స్పెక్టర్‌గా చేస్తుండగానే ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళిచేశారు. అన్నపూర్ణ మూడోకూతురాయనకు. తర్వాత ముగ్గురు కొడుకులు. అన్నపూర్ణ పెళ్ళికి ఆయన ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే వుంది రిటైర్ మెంట్ బెనిఫిట్స్‌లో వచ్చిన సొమ్ములో చాలా భాగం ఆయన భార్యకు రాయవెల్లూరులో వైద్యం చేయించటానికే ఖర్చయింది. అలాంటి పరిస్థితుల్లోకూడా నలభైవేలు కట్నం, వెయ్యి నూటపదహార్లు ఆడపడుచు కట్నం, లాంఛనాలు వగైరా యివ్వటానికి సిద్ధపడ్డారు. అయితే అన్నపూర్ణ పెళ్ళికోసం అమ్మిన పొలం డబ్బు సక్రమంగా చేరక పోవడంతో కట్నం తాలూకు డబ్బులో పెళ్ళినాటికి పది వేలు బాకీ పడ్డారు. పెళ్ళి ఎంతో ఘనంగా జరిపించారు. అయినా నాన్న మనసు తృప్తి పడలేదు. పెళ్ళయ్యాక వచ్చే మొదటి పండక్కి స్కూటర్ కొని పెడ్తానని ఆయన ఒప్పుకొన్నారట. అదేసమయంలో పెద్దకొడుక్కి ఇంజనీరింగ్ సీటుకోసం డొనేషన్ కట్టాల్సి వచ్చింది. ఆర్థిక ఇబ్బందులచేత రావ్ గారు వాగ్దానాలు నిలబెట్టుకోలేకపోయారు ...... అంతే .. ఫలితంగా .. అనూ అక్కడ . నేను ఇక్కడ...

కట్నం తాలూకు పదివేలు లేకపోయినంత మాత్రాన నాకేమీ దరిద్రం చుట్టుకోదు!

పండక్కియిస్తానన్న స్కూటర్ నాకు యివ్వనంత మాత్రాన నాకు వచ్చిన నష్టమేమీ లేదు! నాన్న పాత స్కూటర్‌ను ఎలాగూ వాడుకుంటున్నాను కదా! నాన్న అపట్టుదల వలన, ఆయనకు ఎదురుచెప్పలేని నా పిరికితనం వలన అనూను దూరం చేసుకున్నాను. నాన్న కేవలం డబ్బు మనిషి. వడ్డీవ్యాపారం చేసి ఆస్తి పెంచాడు నాన్న. అందుచేతనే కాబోలు డబ్బంటే ఆయనకు అంత ప్రాణం. సభ్యత సంస్కారాల కంటె ఆయన డబ్బుకే ఎక్కువ విలువనిస్తారు. అమ్మకూడా ఆయనకు ఎదురు చెప్పలేక మౌనంగా ఉండిపోయింది.



## ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

# శ్రీరామ, కృష్ణావతారాలు

భగవంతుడు పెక్కురూపాలలో అవతరిస్తూ ఉంటాడని మనవారి దృఢ విశ్వాసం. ఆ అవతారాలలో పదిమాత్రం మిక్కిలి ప్రచారంలో ఉన్నవి— ఇవి- మత్స్య- కూర్మ- వరాహ- నారసింహ వామన- పరుశురామ- శ్రీరామ- కృష్ణ- కలికి అవతారాలు వీటిలో శ్రీరామావతారం, కృష్ణావతారం మిగిలిన వాటికంటే ఎక్కువ ప్రాముఖ్యాన్ని పొందినవి. శ్రీరాముడు, కృష్ణుడు అందరికీ ఆరాధ్యదేవతలు. వారి పూజలు దేశవ్యాప్తంగా జరుగుతున్నవి. వారి దేవాలయాలు భారతదేశంలోనే కాకుండా ఇతరత్రా కూడా ఉన్నవి తక్కిన అవతారాలకంటే ఈ రెండు అవతారాల వైశిష్ట్యం ఏమిటో మనం కొంచెం ఆలోచిస్తే తెలుస్తుంది.

తాను సృజించిన సర్వప్రాణులూ సుఖంగా జీవించాలనేదే భగవంతుని సంకల్పం. క్రూర మృగాలకు అరణ్యాలూ, మానవులు, సాధువులగు జంతువులకు, పశులకు గ్రామాదుల నివాసమూ కల్పించబడింది. "నా విష్ణుః పృథివీపతిః" అని భగవంతుడే రాజుగా అయి ప్రజాపాలన చేస్తూ ఉంటాడు. అందువల్ల దైవాంశగల రాజును ప్రజలు భక్తితో సేవిస్తూ ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తూ ఉండాలి. అట్టి అవతారాలు రామావతారమూ కృష్ణావతారం మాత్రమే!

రాజు ప్రజలకు ఆదర్శపురుషుడుగా ఉండుటవలన ఆయన ఏమి చెప్పినను, అది ప్రజాహితమే అనుచు గ్రహించి, అతని యందలి ఉత్తమ గుణములననుసరించుకొనుటకు ప్రజలు యత్నింతురు. అది వారి ధర్మము. అట్టి ఆదర్శ అవతారమూర్తులు రామకృష్ణులు మాత్రమే! రాముని వలన ధర్మాభిరతి, పితృభక్తి గ్రహింపదగినవి. శ్రీకృష్ణుని బాల్య చేష్టలాతని మహాత్మ్యమునకు దృష్టాంతము. అతని గీతోపదేశము ఆధ్యాత్మిక విషయములయెడ అత్యంతాసక్తికి ప్రతీక. ఇట్టి సదుపదేశములకు కారణరూపులగుట చేతనే, శ్రీరామునికిని, కృష్ణునికిని అవతారమూర్తులలో ప్రాముఖ్యం వచ్చినది. ఇతర దేవతలకంటే వారే ఎక్కువ ఆరాధ్య దైవములైనారు.

---

నిజానికి అప్పలస్వామి, నాన్న ఒకే తరానికి ప్రతినిధులు. అయినా ఇద్దరి ఆలోచనల్లో ఎంతో అంతరం వుంది ఇద్దరి పద్ధతులకు ఎంతో తేడావుంది. అప్పలస్వామి పరిస్థితి రావ్ గారి పరిస్థితి ఒక్కటే. ఇద్దరూ ఆడపిల్లల తండ్రులే!

లాంఛనాల పేరిట నాశనమైంది ఆ అమ్మాయి జీవితం - స్కూటర్ పేరిట నాశనం కాబోతుంది అనూ జీవితం - అనూ మనసు కూడా చాలా సున్నితం. ఈ అవమానాన్ని భరించలేక ఆత్మ...

నో...నో...అలా జరగటానికి వీల్లేదు

నా అనూకు దూరమై నేను బ్రతకలేను

ఇంతకాలం నాన్న మీదున్న గౌరవం నన్ను కట్టిపడేసింది. డబ్బు కంటె మమతానుబంధాలు గొప్పవని ఆయనకు తెలియపర్చాలి. మూర్ఖత్వంతో ఆలోచిస్తున్న ఆయన మనసుకు జ్ఞానోదయం కలిగించాలి

అనూకు న్యాయం చేకూర్చాలి.

తక్కున లేచి నిలబడ్డాను.

"వెళ్ళిపోదామా సార్?" అని అడిగాడు అప్పలస్వామి ఎదురు వస్తూ.

"చూడు అప్పలస్వామీ! విజయనగరం వెళ్ళే బస్సు ఇప్పుడేదైనా వుందా?" అని అడిగాను

'వాచీ చూసుకొని "అరగంటలో నాన్‌స్టాప్ వుంది సార్!" అన్నాడు.

"అయితే నేను ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్తున్నాను, నీవు స్కూటరును నడిపించుకు వెళ్ళి మా వరండాలో పెట్టు!" అంటూ ఇనుపగేటు గుండా బయటకు వచ్చాను.

నాల్గడుగులు వేసి అప్రయత్నంగా వెనక్కితిరిగి చూశాను అప్పలస్వామి స్కూటర్ దగ్గరకు వెళ్ళి ఆకాశం వైపు చూస్తూ చేతులు జోడించి దణ్ణం పెట్టాడు. అతని ముఖంలో ఏదో సంతృప్తి లైట్లు వెలుగులో తళుక్కుమంది

ఆ క్షణంలో అతను మనసులో ఏమనుకొన్నాడో?

అన్నపూర్ణను కాపురానికి తీసుకువచ్చాక ఓ రోజున అప్పలస్వామిని కూడా భోజనానికి పిల్చాను.

కడుపునిండా భోంచేశాక అడిగాను 'ఆ రోజు నీవు మనసులో అనుకొన్నదేమిటని?

"వానరులు గుర్తుచేసేవరకు ఆంజనేయుల వారికి తమ శక్తి తెలియలేదట. శక్తి తెల్సాక ఎక్కడలేని బలాన్ని తెచ్చుకొని వారధి కట్టేశారు. మనుషుల మనసులలో కూడా మంచితనం వుంటుంది. కబుర్లు చెప్పో, కథలు చెప్పో దాన్ని నిదలేపాలని మా గురువుగారు. అదేనండి ... అమ్మాయి గారి తాతగారు చెప్తుండే వారు ... వారిని మనసులో తల్చుకొని దణ్ణం పెట్టుకొన్నాను.." అన్నాడు అప్పలస్వామి నవ్వుతూ.

అతను వెళ్ళాక చెప్పింది అన్నపూర్ణ మరోనిజం!

అప్పలస్వామికి అసలు పెళ్ళే కాలేదట! ★